క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అనుబంధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య తెలిపారు. ఆదివారం సంఘం కార్యాలయం వద్ద కమిటీని ఎన్నుకున్నామని, అంతా బాధ్యతగా పని చేయాలన్నారు. అధ్యక్షుడిగా వి.కనకారావు, ఉపాధ్యక్షులుగా టి.శ్యామల, జి.సీత, కార్యదర్శిగా నజీర్, సహాయ కార్యదర్శులుగా వి.దివాకర్, ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారిగా బి.వీరమ్మ, ప్రచార కార్యదర్శులుగా నాగేశ్వరరావు, సాయికృష్ణ, కార్యవర్గ సభ్యులుగా శ్రీదేవి, సుమిత్ర, చంద్రకళ, ప్రసాద్, రజినిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మత్ బేగ్, చావా నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ఖమ్మం సహకారనగర్: ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏన్కూరు మండలం తిమ్మారావుపేట సమీపంలోని ఎర్రబోడు తండాకు చెందిన గుగ్గిళ్ల చంద్రకళకు రూ.23వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం ఖమ్మం ఏసీపీ ఆంజనేయులు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు స్వరూపరాణి, ఇందిరలు తెలిపారు.

కోలాట, నృత్య కళాకారుడికి సన్మానం

ఖమ్మంరూరల్: మండలంలోని తల్లంపాడుకు చెందిన కోలాట నృత్య కళాకారుడు ఎం. వీరబ్రహ్మచారిని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదివారం ఘనంగా సన్మానించారు. కోదాడలో వాగ్దేవి వాయిద్య సంగీత కళా నృత్య సంస్థ ఆధ్వర్యంలో కళాకారులకు సంక్రాంతి సంబురాల్లో భాగంగా జరిగిన సన్మాన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుంచి ఇరవై ఏళ్లుగా కోలాటం నృత్యంలో మంచి ప్రావీణ్యం పొందిన వీరబ్రహ్మచారికి ఈ గౌరవం దక్కింది.

రియల్టర్ల పిక్నిక్ సందడి

నేలకొండపల్లి: మండలం కేంద్రంలో ఆదివారం రియల్టర్లు ధర్మయ్య తోటలో పిక్నిక్ నిర్వహించారు. రియల్ రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. నిబంధనలను అనుసరించి రంగంలో ముందుకు సాగాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అనంతరం జిల్లా, రాష్ట్ర నాయకులను ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి, కార్యదర్శి లింగ యలమంద, గుండా బ్రహ్మం, గుడిపాటి ముక్కంటి, కాసాని నాగేశ్వరరావు, డేగ బాబు, నల్లాని మాధవరావు, మైశా శంకర్, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, రామభాస్కర్, గూడవల్లి రాంబ్రహ్మం పాల్గొన్నారు.

రాజ్యాధికారమే ఏకైక లక్ష్యం

నేలకొండపల్లి: ఎస్సీ వర్గీకరణతో పాటు, తెలంగాణలో రాజ్యాధికారమే ఏకైక లక్ష్యమని యంఎస్పీ పాలేరు ఇన్‌చార్జ్ వంగూరి ఆనందరావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ నేత పగిడికత్తుల రామకృష్ణ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజల కోసం పూలే అంబేడ్కర్, పెరియార్ చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు బొందయ్య, పగిడికత్తుల ఈదయ్య, పి.వెంకటేష్, తోళ్ల సురేష్, మాదాసు ఆదాం, పగిడికత్తుల సుదర్శన్, పి.సాలయ్య, రామదాసు, పొట్టపింజర బాలస్వామి, రాంబాయి, కళావతి, లక్ష్మి తిరపతమ్మ పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	వాల్తేరు వీరయ్య, ధమాకా
వినోద	వారసుడు
సాయిరాం	వీరసింహారెడ్డి
ఆదిత్య	తెగింపు
శ్రీనివాస	వాల్తేరు వీరయ్య
సుందర్	వాల్తేరు వీరయ్య

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	2
వంకాయ	26		10
బెండకాయ	66	పాలకూర	3
పచ్చిమిర్చి	26		20
కాకర	36	చుక్కకూర	2
బీర	50		10
దొండ	30	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	50	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	16	మెంతికూర	5
క్యాలీఫ్లవర్	26		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	64		30
క్యారెట్	30	పుదీన	1
క్యాప్సికం	50		20

–ఖమ్మం వ్యవసాయం

ఇక రెవెన్యూ మేళా..!

- సమస్యల పరిష్కారానికి చర్యలు
- తప్పులు సరి చేసుకునేందుకు మేళాలో అవకాశం
- కేఎంసీకి ఆదాయం పెంచుడే లక్ష్యంగా కార్యాచరణ



ఖమ్మం మున్సిపల్ కార్యాలయం

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ పరిధిలో నివసించే ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఆస్తిపన్నులు చెల్లింపుల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఇక నుండి ప్రతీ వారంలో రెండు రోజులు సోమ, బుధవారం రెవెన్యూ మేళా నిర్వహించాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి నిర్ణయించారు. ఈ మేళాతో ప్రజలు రెవెన్యూ విభాగంకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే యోచనలో ఉన్నారు. ఈ సమస్యల పరిష్కారం ద్వారా కేఎంసీకి ప్రజలు చెల్లించాల్సిన పన్నులను సులువుగా వసూలు చేయవచ్చని అధికారులు యోచిస్తున్నారు.

సరికానున్న తప్పులు..

అనేక అసెస్‌మెంట్‌కు సంబంధించి ఇంటి నిర్మాణ అనుమతుల సమయంలో కేఎంసీకి దరఖాస్తు చేసుకునే సమయంలో యజమానికి సంబంధించిన వివరాల్లో తప్పులు దొర్లినట్లు అధికారుల దృష్టికి వస్తున్నాయి. ఇటీవల కాలంలో వాటిని సరిచేసుకునేందుకు కేఎంసీకి వచ్చే వారి సంఖ్య భారీగా పెరుగుతుంది. దీంతో పాటు అసెస్‌మెంట్‌లో తప్పులను మేళా ద్వారా సవరించాలని అధికారులు నిర్ణయించారు. యజమాని పేరు మార్పిడి వంటి సమస్యలను పరిష్కరించేందుకు ఈ మేళాను వేదిక చేయనున్నారు. ఇక వాటర్‌ట్యాప్ కనెక్షన్ తీసుకొని ఆన్‌లైన్ కాకుంటే దానిని ఆన్‌లైన్ చేయనున్నారు.

ఆదాయంపై దృష్టి..

ఓ పక్క కేఎంసీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూనే ఆదాయం రాబట్టేందుకు రెవెన్యూ అధికారులు దృష్టి సారిస్తున్నారు. కేఎంసీకి రావాల్సిన ఆదాయాన్ని వందశాతం వసూలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. రెవెన్యూ పరంగా ఎదుర్కొనే సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి, వారి నుంచి పన్నులు వసూలు చేసేందుకు చర్యలు చేపట్టారు. దానిలో భాగంగానే రెవెన్యూ మేళాను ఏర్పాటు చేశారు. ఇప్పటికే నగరంలో ట్రేడ్ లైసెన్స్‌ల జారీ కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన అధికారులు ఇక ఆస్తి పన్నులను వందశాతం వసూలు చేసేందుకు బిల్లు కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. రెవెన్యూ విభాగంలో ఇటీవల బాధ్యతలు చేపట్టిన వీఆర్వోలకు ప్రత్యేకంగా మిషన్లు అందజేసి ఆస్తి పన్ను వసూళ్లు చేయాలంటూ లక్ష్యాలను కేటాయించారు.

80 రోజుల్లో రూ.16 కోట్లు..

ఆస్తి పన్నుల వసూళ్ల కోసం కేఎంసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ నెల 10 నుంచి 80 రోజుల్లో రూ.16 కోట్లు ఆదాయం ఆస్తిపన్నులు వసూల ద్వారా సాధించాలని ప్రణాళికలు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.29 కోట్లు పన్నుల ద్వారా వసూలు చేయాలని కేఎంసీ అధికారులు లక్ష్యం పెట్టుకోగా.. ఇప్పటి వరకు రూ.13 కోట్లు వసూలు చేశారు. అధికారులు రూపొందించుకున్న ప్రణాళిక ప్రకారం ఇప్పటికే 12 రోజులు పూర్తి కాగా మిగిలిన 68 రోజుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని భావిస్తున్నారు. ప్రతి ఏడాది ఆర్థిక సంవత్సరం ముగింపులోనే ఇంటి యజమానుల తమ పన్ను బకాయిలను చెల్లిస్తుంటారు. దీంతో ఈ రెండు నెలల్లో వంద శాతం లక్ష్యం సాధిస్తామని అధికారులు అంచనా వేస్తున్నారు.

సమస్యలు పరిష్కారం కానున్నాయి



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రెవెన్యూ విభాగం పరంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నిర్ణయించాం. కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి సూచనలతో ప్రత్యేకంగా రెవెన్యూ మెళాను ఏర్పాటు చేస్తున్నాం. సమస్యలు ఉన్న వారు ఈ మేళాలో పాల్గొని పరిష్కరించుకోవచ్చు. ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం కానున్నాయి.

– జి.శ్రీనివాస్, రెవెన్యూ అధికారి, కేఎంసీ

మేళా కోసం కేటాయించిన అధికారుల వివరాలు

జి.శ్రీనివాసరావు	రెవెన్యూ అధికారి	8466907055
కె.శ్రీనివాసరావు	రెవెన్యూ ఇన్‌స్పెక్టర్	7901298221
పి.లోకేష్	రెవెన్యూ ఇన్‌స్పెక్టర్	9959691617

పువ్వాడను సన్మానించిన నాయకులు


మంత్రి పువ్వాడను సన్మానిస్తున్న నాయకులు


ముస్లిం మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో..

ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్ సభ విజయవంతం కావడంపై, ముస్లిం మైనారిటీలకు ఖమ్మం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవిని కేటాయించడంను హర్షిస్తూ ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను సత్కరించారు. ఆదివారం ముస్లిం మైనారిటీలు ఖమ్మంలోని వీడీవోస్ క్యాంపు కార్యాలయంలో మంత్రి పువ్వాడను తాజుద్దీన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీలు మర్యాదపూర్వకంగా కలిశారు. షాదీఖానా చైర్మన్ మజీద్, డైరెక్టర్లు అబ్దుల్ ముజాహిద్, సలీం, ప్రచార కార్యదర్శి షకీనా, షేక్ జానిచిచా, ఫరీద్ ఖాదిరి, అబ్దుల్ హకీమ్ జహూర్, మున్నా, అన్వర్, తాజుద్దీన్, ఆసిఫ్, షరీఫ్, ఇమామ్ పాషా, రహీం, ఉస్మాన్, సోహైల్, గౌస్, ఖాజా, షాను పాల్గొన్నారు.

కేబుల్ బ్రిడ్జి మంజూరు చేసినందుకు..

మున్నేరు కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.180 కోట్లకు సంబంధించి జీవో విడుదల చేసిన సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను సన్మానించారు. టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, మేయర్ పునుకొల్లు నీరజ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

25న కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఖమ్మంమయూరిసెంటర్: దళితబంధు పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నట్లు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ అన్నారు. ఆదివారం ఖమ్మంలోని కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ముత్తమాల ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ... అర్హులైన లబ్ధిదారులు ఎమ్మెల్యేలు, పైరవీకారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. రాజకీయ జోక్యం లేకుండా దళితబంధు పథకం యూనిట్లను లబ్ధిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్ము శ్రీను, బొట్ల సాగర్, పాపిట్ల సత్యనారాయణ, ఎస్‌కె.సైదులు, కుక్కల సైదులు, గుర్రం ఉపేందర్, నకరికంటి చిరంజీవి, ఆరెంపుల ఉప్పలయ్య, పంది నాగరాజు, చెరుకుపల్లి వీరభద్రం, కిరణ్, పల్లి శ్రీను పాల్గొన్నారు.

పరామర్శ..


నివాళులర్పిస్తున్న రవీందర్‌రెడ్డి

తిరుమలాయపాలెం: మండలంలోని పాతర్లపాడులో కల్లు నర్సిరెడ్డి మృతిచెందగా నర్సిరెడ్డి మృతదేహానికి వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పీఏ నంద్యాల రవీందర్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ జిల్లా కార్యదర్శులు కొత్తా బాలాజీరావు, రావుల జగన్నాథరెడ్డి మండల అధ్యక్ష, కార్యదర్శులు వాలూరి సత్యనారాయణ, కృష్ణ, దూదిమెట్ల వెంకట్, నరేష్, చీకటి శ్రీను, బద్రి నివాళులర్పించారు.

నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యం


చెస్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు


ఖమ్మంరూరల్: విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసి వారిని చదువుతో పాటు క్రీడల్లో కూడా సుశిక్షితులుగా తయారు చేయడమే లక్ష్యమని హార్వెస్ట్ స్ప్రింగ్ లీఫ్ కరస్పాండెంట్ పి.రవిమారుత్ అన్నారు. ఆదివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన చెస్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ... ప్రతీ రోజూ పాఠశాలలో క్రీడల్లో నిపుణులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు చెస్, కరాటే, యోగా, డ్రాయింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లలో శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 30 వరకు పాఠశాలల్లో క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.పార్వతీరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బిషప్‌కు స్వాగతం


బిషప్‌కు స్వాగతం పలుకుతున్న ఫాదర్‌లు

ఖమ్మంరూరల్: ఖమ్మం కతోలిక పీఠానికి బిషప్ ఉడుముల బాలకిషన్‌కు ఐదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఊరేగింపులో భాగంగా మండలంలోని నాయుడుపేట వద్ద ఫాదర్లు, విశ్వజనులు ఘనస్వాగతం పలికారు. అనంతరం చర్చిలో ఏర్పాటు చేసిన ప్రార్థనలో బిషప్ మాట్లాడుతూ.. క్రీస్తు లోకానికి తన ప్రేమను పంచాడని, క్రైస్తవ విలువలు పాటిస్తూ మంచి పౌరులుగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యారిష్ రెవ.ఎం.రాజు, బాలస్వామి, బాలయ్య, జయరాజు, శ్రీనివాస్, ఎం.రవి పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు


విజేతగా నిలిచిన నేలకొండపల్లి జట్టు

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాదారంలో కందాల ప్రీమియర్ లీగ్ సీజన్ తరపున చేపట్టిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారం రాత్రితో ముగిశాయి. ఈనెల 12 నుంచి ప్రారంభమైన పోటీలకు రాష్ట్ర స్థాయి నుంచి విశేష స్పందన లభించింది. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో నేలకొండపల్లి జట్టు విజేతగా నిలిచింది. చెరువుమాదారం కందాళ యూత్ రెండో స్థానం, గన్యాతండా మూడో స్థానం, సూర్యాపేట నాల్గోవ స్థానం ను దక్కించుకున్నాయి. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మయ్య, వెన్నబోయిన శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ నందిగామ కవితారాణి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కనమర్లపూడి రాము, కానిస్టేబుల్ తేజావత్ కిషోర్, నిర్వాహకులు ఎస్సీ సెల్ యూత్ లీడర్ వినయ్, గోపి, అశోక్, నాగార్జున, జానీ, ప్రజాప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సాయిభక్తుల షిర్డీ పాదయాత్ర


పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

ఖమ్మంరూరల్: సాయిబాబా భక్తులు రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం సాయిబాబా ఆలయం నుండి షిర్డీ వరకు ఆదివారం పాదయాత్రగా బయలుదేరారు. 39 రోజుల పాటు 858 కిలోమీటర్ల దూరం పాదయాత్రగా వెళ్లి సాయిబాబాను దర్శించుకోనున్నట్లు భక్తులు సాక్షికి తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సమ్మేళనంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు..

తిరుమలాయపాలెం: మండలంలోని తిరుమలాయపాలెం జిల్లా పరిషత్ పాఠశాలలో 1992–93 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యనేర్పిన గురువులను పిలిచి ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంతో పాఠశాలలో ప్రత్యేక సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'హాత్ సే హాత్'ను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

ఖమ్మం సహకారనగర్: ఈ నెల 26 నుంచి ప్రారంభంకానున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కోరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో గ్రామ గ్రామాన పార్టీ జెండాను ఆవిష్కరించి గడపగడపకు కార్యక్రమ ఉద్దేశ్యాలను తెలియజేయాలన్నారు. జిల్లాలో సోషల్ మీడియాను మరింత బలోపేతం చేయాలని, ప్రణాళిక ప్రకారం పార్టీ కార్యక్రమాలు ఉండాలని, సోషల్ మీడియాలో వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఏలూరి రవి, సాయి, జహంగీర్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

'లక్కినేని' జన్మదిన వేడుకలు


ఖమ్మంమయూరిసెంటర్: కేక్ కట్ చేస్తున్న లక్కినేని సుధీర్‌బాబు

ఖమ్మంమయూరిసెంటర్: వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో, అనాథాశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. పార్టీ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రతిభా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలస్యం రవి, పాలేరు నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు రూపా నాయక్, వాలూరి సత్యనారాయణ, యాలాద్రి, ఖమ్మం యూత్ అధ్యక్షులు రాఘవ, రమేష్, మండలాధ్యక్షులు ప్రసాదు, తాళ్లూరు రాంబాబు, వాక వీరారెడ్డి, ఖమ్మం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రమేష్, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి వీరు నాయక్, మధిర కోఆర్డినేటర్ మద్దెల ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు మస్తాన్ పాషా, మదర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు జన్మదినం సందర్భంగా లక్కినేనికి వైఎస్సార్‌టీపీ మండలాధ్యక్షుడు ఎండపల్లి. వెంకయ్య, కార్యదర్శి బత్తిని యాలాద్రి, నాయకులు హనుమంతు, కృష్ణలు శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి


ఖమ్మం సహకారనగర్: పోలీస్ స్టేషన్ ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ 317జీఓ బాధిత ఉద్యోగులు ధర్నాలను పురస్కరించుకొని శనివారం నుంచే నగరంలోని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ ఎస్‌టీఎఫ్ నాయకులను నిర్బంధించారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతియుతంగా మౌనదీక్ష చేస్తున్న ఉపాధ్యాయులను అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేయటాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గండు యాదగిరి, ప్రధాన కార్యదర్శి షేక్.మన్సూర్, నాయకులు సురేష్‌బాబు, పోతకాని వెంకన్న, కరిముల్లా, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ, డీవీఆర్ రాజు పాల్గొన్నారు.

అరెస్టులకు ఖండన

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఆందోళనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నట్లు టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.వెంకటేశ్వరరావు, ఎస్.విజయ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. 317జీవో వల్ల అనేక మంది ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, టీపీటీఎఫ్ వంటి ప్రశ్నించే సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టులు చేశారని, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు.

నేలకొండపల్లి: ప్రైవేట్ పాఠశాలల టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు కె.రామారావు డిమాండ్ చేశారు. సంఘం సమావేశాన్ని స్థానిక గౌతమ్ పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. ఫోరం డివిజన్ ఉపాధ్యక్షుడిగా బి.కోటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘం డివిజన్ అధ్యక్షుడుసాగర్, సుందర్‌రావు, బాలజీసింగ్, పుల్లయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌కు నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: రాష్ట్ర 33 జిల్లాల పద్మశాలీ సంఘ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశంలో ఖమ్మం గాయత్రి హోటల్‌లో జరుగు సందర్భంగా ఆదివారం లకారం ట్యాంక్‌బండ్‌పై ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాసబాబు, గౌరవ అధ్యక్షుడు బొమ్మా రాజేశ్వరావు, పెండెం జనార్దన్, రచ్చ శ్రీనివాస్, బందారు శ్రీనివాస్, కొండల్‌రావు పాల్గొన్నారు.

నేడు పెయింటింగ్ పోటీలు

ఖమ్మంరూరల్: మండలంలోని పోలేపల్లిలో గల కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు నేడు(సోమవారం) పెయింటింగ్ పోటీలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యాలయ ప్రిన్సిపాల్ ఇస్లాంఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సబ్బండ కులాలకు అధికారమే లక్ష్యం

ఖమ్మంరూరల్: తెలంగాణాలో సబ్బండ కులాలు అధికారంలోకి రావడమే పదివేల కిలోమీటర్ల పాదయాత్ర లక్ష్యమని డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని ముత్తగూడెం, ఆరేకోడు, చింతపల్లిలో స్వరాజ్య పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు పాలకులు అయినప్పుడే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, శంకర్, గిరి, వంశీ, శివరాజ్, సురేష్, రమేష్, భద్రం, నితీష్, నిఖిల్, నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం మామిళ్లగూడెం: సమస్యల పరిష్కారానికి దళిత, బహుజనులు ఒకే తాటిమీదకొచ్చి, అన్నికులాలను కలుపుకొని ఉద్యమించాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ పాల్వంచ రామారావు పిలుపునిచ్చారు. దళిత్ శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపకుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ పాదయాత్ర ఖమ్మం చేరుకుంది. ఆయనకు ఘన స్వాగతం పలికి విశారదన్ మహరాజ్‌ను ఘనంగా సత్కరించారు.

తిరుమలాయపాలెం: స్వరాజ్యాన్ని సాధించేందుకు విశారదన్ మహారాజ్ చేపట్టిన పాదయాత్ర మండల కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా స్వరాజ్య పాదయాత్ర శిలాఫలకాన్ని డీఎస్పీ జెండాను విశారదన్ మహారాజ్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా కన్వీనర్ అనిల్ జిల్లా ఇన్‌చార్జీ శంకర్, గిరి, వంశీ, శివరాజ్, స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

నిఘా నిద్రపోతోంది..!

మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లలో నిఘా నిద్రపోతోంది. అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పని చేయడంలేదు. చాలా కాలం నుంచి వినియోగంలో లేదు. ఒక్క కెమెరా 100 మందితో సమానమని అధికారులు చెబుతున్నా.. సంబంధిత అధికారులు వినియోగంలోకి తీసుకురావడానికి ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడంలేదు. నిఘా నేత్రాలు నిద్రపోతుంటే దొంగలు దోచుకుంటున్నారు. ఇప్పటికైనా మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - నేలకొండపల్లి



ప్రశ్నించాల్సిన అధికారి : దేవేందర్, పంచాయతీ కార్యదర్శి, నేలకొండపల్లి
సెల్ నంబర్ : 63028 58241